క్లుప్తంగా

నూతన ఏడాది విజయానికి సంకేతం కావాలి


మంత్రి ఆర్కే రోజా

నగరి: నూతన ఏడాది పేద, బడుగు, బలహీన వర్గాల వారికి సంతోషాన్ని పంచే ఏడాది కావాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాలు, క్రీడాశాఖ మంత్రి ఆర్కే రోజా ఆకాంక్షించారు. ఆదివారం నియోజకవర్గ ప్రజలకు ఆమె నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2023 ఏడాదిలో తమ ప్రభుత్వ పాలన లో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిం దన్నారు. దశాబ్దాల తరబడి పరిష్కారం కాని సమస్యలు పరిష్కరించామని తెలిపారు. నూతన ఏడాది ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని విజయాన్ని అందించి ప్రతిఒక్కరి జీవితంలో ఆనందపు వెలుగులను ఇవ్వాలని ఆకాంక్షించారు.

క్యాలెండర్ విడుదల


క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న రవిరాజు

పుత్తూరు: మెడికల్ అండ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను జిల్లా టీకా అధికారి డాక్టర్ పి.రవిరాజు ఆవిష్కరించారు. ఆదివారం పుత్తూరులోని ఆయన నివాసంలో కలిసిన అసోసియేషన్ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఓ, సీహెచ్ఓ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.శివయ్య, జిల్లా అధ్యక్షుడు ఎం.నరసింహాప్రసాద్, నాయకులు డీఎస్ వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, రమేష్‌బాబు పాల్గొన్నారు.

5 నుంచి వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ

వెదురుకుప్పం: మండలంలో ఈ నెల 5వ తేదీ నుంచి వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ప్రేమ్ రాజ్‌కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. పింఛన్‌దారులకు ఇచ్చే రూ.2,750 నగదును రూ.3 వేలకు ప్రభుత్వం పెంచినట్లు చెప్పారు. కొత్తగా 283 మంది పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు 173 మందిని గుర్తించి సిఫార్సు చేసినట్లు చెప్పారు. మిగిలిన 110 మంది వారి అర్హతలను పరిశీలించి మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. కాగా వెదురుకుప్పంలో 5న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ద్వారా పింఛన్లను అందజేస్తున్నట్లు తెలిపారు.

'చంద్రబాబు భవిష్యత్‌కే గ్యారెంటీ లేదు'


మాట్లాడుతున్న జెడ్పీటీసీ, మండల కన్వీనర్

పాలసముద్రం: తమ భవిష్యత్‌కు గ్యారెంటీ లేకనే జనసేన పార్టీతో పొత్తు పెట్టుకుని ఎన్నికలకు సిద్ధమవుతున్న చంద్రబాబు ప్రజల భవిష్యత్తుకు ఏ విధంగా గ్యారెంటీ ఇస్తారని జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగన్, మండల కన్వీనర్ తులసిరామ్ యాదవ్ ప్రశ్నించారు. ఆదివారం వారు స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కల్యాణ్ అధికారంలోకి వస్తే ప్రజల భవిష్యత్ అంధకారం అవుతుందని దుయ్యబట్టారు. పేదలకు సెంటు భూమి ఇవ్వని చంద్రబాబు ఇప్పుడు కొత్త నాటకానికి తెరలేపుతున్నారని ఆరోపించారు.

ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు

నగరి: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ఆలయాలు ముస్తాబవుతున్నాయి. స్థానిక కరియమాణిక్య స్వామి ఆలయంలో రాజీవ్‌నగర్ గుట్టపై వెలసిన సాయి దివ్యధామంలో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కరకంఠేశ్వర స్వామి ఆలయంలో, బుగ్గ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

బాధితులకు డిప్యూటీ సీఎం పరామర్శ


తనోజ్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

వెదురుకుప్పం: మండలంలోని పచ్చికాపల్లం పంచాయతీ బొమ్మన్‌దొడ్ల గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త శీను కుటుంబాన్ని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ఆదివారం పరామర్శించారు. ఇటీవల తిరుపతిలో జరిగిన విద్యుత్ ప్రమాదంలో శీను కుమారుడు కుమారుడు తనోజ్ మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం ఆదివారం బొమ్మన్‌దొడ్ల గ్రామంలో పర్యటించి తనోజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శీను కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం అదే గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు శంకరయ్య తల్లి లక్ష్మమ్మ ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబాన్ని పరామర్శించి డిప్యూటీ సీఎం పరామర్శించారు. ఆయన వెంట జెడ్పీటీసీ సభ్యుడు సుకుమార్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పద్మనాభ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బండి గోవర్ధన్ రెడ్డి, బీసీ సెల్‌రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బట్టే సుబ్రమణ్యం, ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు రామయ్య, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు శివాజీ, ఏఎంసీ డైరెక్టర్ సురేష్ రెడ్డి, యువత మండల అధ్యక్షుడు నరేష్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, ఎంపీటీసీ మునిచంద్రారెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు వెంకటేశ్, నాయకులు భీమశంకర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, బొజ్జారెడ్డి, జగదీశ్ రెడ్డి, గురవారెడ్డి, రోశిరెడ్డి తదితరులు ఉన్నారు.

రేపటి నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు

వెదురుకుప్పం: మండలంలో మంగళవారం నుంచి రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ప్రేమ్‌రాజ్ కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. నల్ల వెంగనపల్లె గ్రామ సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందన్నారు. ఇప్పటికే గ్రామ వలంటీర్లు 1200 గృహాలను సందర్శించి వివరాలను నమోదు చేసినట్లు చెప్పారు.

నగరి పార్టీ అధ్యక్షుడిగా సుదర్శన నాయుడు


సుదర్శన నాయుడు

నగరి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కమిటీ నియామకమైంది. నగరి మండల అధ్యక్షుడిగా సుదర్శన నాయుడు నియమితులు కాగా, ఉపాధ్యక్షులుగా ఏయుమలై రెడ్డి, మాబూనిషా, ప్రధాన కార్యదర్శులుగా, కార్యదర్శులుగా, సహ కార్యదర్శులుగా పలువురు నియమితులైనట్లు పార్టీ అధిష్టానం నుంచి ఉత్తర్వులు అందాయి.

నింద్ర మండల అధ్యక్షుడిగా వేణురాజు


వేణుగోపాల్ రాజు

నింద్ర: మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఎంపిక ఆదివారం కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి ఆదేశాలు అందాయి. మండల పార్టీ అధ్యక్షుడు వేణుగోపాల్ రాజు, ఉపాధ్యక్షులుగా రామచంద్రా రెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులు అయ్యప్ప ఎన్నికై నట్లు పార్టీ అధిష్టానం నుంచి ఉత్తర్వులు అందాయి.

అన్ని వర్గాల అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం


విలేకరులతో మాట్లాడుతున్న నాయకులు

శ్రీరంగరాజపురం: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని జెడ్పీటీసీ రమణ ప్రసాద్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక గంగమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల కన్వీనర్ మణి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు గురవారెడ్డి, సర్పంచులు సంఘం అధ్యక్షుడు దిలీప్‌రెడ్డి, కాపు సంఘ అధ్యక్షుడు విజయబాబు, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుప్పయ్య, నాయకులు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక వ్యాధులను గుర్తించండి

శ్రీరంగరాజపురం: గ్రామాల్లో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులను గుర్తించి వారికి ఉచితంగా మందులు అందించాలని మండల వైద్యాధికారి డాక్టర్ బాలసుబ్రమాణ్యం రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆరోగ్య సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం తయ్యూరు, శెట్టివానత్తం సచివాలయ పరిధిలోని గ్రామాలకు డాక్టర్ బాలసుబ్రమణ్యంరెడ్డి తన సిబ్బందితో కలసి ఇంటింటికీ వెళ్లి రోగులను సందర్శించి 382 మందికి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గిరి బాబు, జయలక్ష్మి, ఎంపీటీసీ సిద్ధయ్య, నాయకులు పాల్గొన్నారు.

మధుర జ్ఞాపకం 'గ్రీటింగ్ కార్డు'


విక్రయానికి ఉంచిన గ్రీటింగ్ కార్డులు

నగరి: ఒకప్పుడు నూతన సంవత్సరం అంటే దుకాణాల వద్ద గ్రీటింగ్ కార్డులు విక్రయాలతో సందడి నెలకొనేది. కొత్త ఏడాది వచ్చిందంటే అందరూ గ్రీటింగ్స్ కార్డులను ఇచ్చి శుభాకాంక్షలు చెప్పుకునేవారు. మాటల్లో చెప్పలేని మధుర భావాలను తమ స్వహస్తాలతో గ్రీటింగ్ కార్డుపై రాసి ఆత్మీయులకు పంపేవారు. మొబైల్ రాకతో గ్రీటింగ్ కార్డు ఒకప్పటి జ్ఞాపకంగా మిగిలిపోయింది. ఇలా అలనాటి జ్ఞాపకాలను అందరికీ గుర్తు చేయాలని నగరి పట్టణానికి చెందిన షిఖామణి అనే దుకాణదారు తన షాపు ముందు గ్రీటింగ్ కార్డులను విక్రయిస్తున్నాడు. డిజిటల్ కమ్యూనికేషన్, సోషల్ మీడియాకు ఎంతగా అలవాటు పడినా గ్రీటింగ్ కార్డులను ఎవరూ మర్చిపోలేరు. ఇప్పటికీ గ్రీటింగ్స్ పంపుకునేవారు ఆన్‌లైన్‌లో వాటిని కొనుగోలు చేసి ఆప్తులకు పంపిస్తున్నారు.

దుప్పట్ల పంపిణీ


దుప్పట్లు పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

నగరి: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నగరి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఆదివారం స్థానిక వశిష్ఠ విద్యాలయ పాఠశాల మైదానంలో ఏర్పాటుచేసిన సమావేశంలో 65 మంది వృద్ధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ క్లబ్ సభ్యులు దుప్పట్లను అందించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ డైరెక్టర్ ప్రభాకర్‌రాజు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఏ.మోహన్, ఎంఈఓలు హరిప్రసాద్ వర్మ, జయరామరాజు, సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి


శుభాకాంక్షలు తెలుపుతున్న ఉప ముఖ్యమంత్రి

వెదురుకుప్పం: సీఎం జగనన్న హయాంలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉన్నారని, ఈ ఏడాదిలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను చేసుకుని మరిన్ని సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరూ సిరిసంపదలతో విలసిల్లాలని ఉప ముఖ్యమంత్రి కే.నారాయణస్వామి ఆకాంక్షించారు. ఆదివారం పుత్తూరులోని ఆయన క్యాంపు కార్యాలయంలో మాట్లాడారు. ఈ ఏడాది అంతా మంచే జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ పాలనలోనే రాష్ట్రాభివృద్ధి


నింద్ర: మాట్లాడుతున్న రాంప్రసాద్ రెడ్డి

నింద్ర: రాష్ట్ర అభివృద్ధి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మంత్రి రోజా సోదరుడు రాంప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రం నింద్రలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మరోమారు మనమంతా కష్టపడి పని చేసి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దీప, మండల సచివాలయ కన్వీనర్ బాబురెడ్డి, సర్పంచ్ వసంతమ్మ, వైస్ ఎంపీపీ శుభ, పార్టీ జిల్లా కార్యదర్శి మేరీ, సింగిల్‌విండో అధ్యక్షుడు మునికృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.